# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.13.11.2025.**

## రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.

సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై మరియు వాహనాధారులలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు లా &ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు వారి సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రదేశాలలో వాహనదారులకు వాహనాల తనిఖీలను నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...... వాహనదారులకు హెల్మెట్ ధరించడం వలన ఉపయోగాలను గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న జరిమానాలను వెంటనే చెల్లించాలని, మీ ఫోన్ లోనే జరిమానాలు చెల్లించవచ్చు అని తెలియజేస్తూ హెల్మెట్ పెట్టుకోకపోతే జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. మోటార్ సైకిల్ వాహనాధారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులందరు రహదారి భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

రహదారి భద్రత - మనందరి బాధ్యత

* * *